# పూర్వ విద్యార్థులచే మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలకు ఘన సన్మానం

అగళి, జనవరి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని మధూడి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్తులతోపాటు అగళి మండల ప్రజలచే మాజీ మంత్రి నర్సే గౌడ్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిలకు రిటైర్‌డ బ్యాంకు మేనేజర్ క ళ్లప్ప చేతులు మీదుగా ఘనంగాసన్మానం జ రిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. గత 30ఏళ్ల క్రితం మంత్రిగాఉన్నప్పుడు మాజీఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డితోపాటు ఇతర మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపిపిలు,జడ్పిటిసిలు అగళి మండల అభివృద్ధికి ఎంతో చేశారని, తాగునీరు మొదలుకొని విద్యుత్ దీపాలు, రోడ్లు, కమ్యునిటీ భవనాలు, రైతుల పొలాల అభివృద్ధి, చెక్‌డ్యాంల నిర్మాణం, రైతుల పొలాలకు మట్టితోలటం లాంటి వాటితోపాటు విరివిగా సంక్షేమ కార్యక్రమాలను అందించడం వల్లే అగళి మండలం ప్రత్యేకంగా మధూడి గ్రామం ఈ స్థాయిలో అభివృద్ధి చెందిందని, రిటైర్డ్ మేనేజర్ కళ్లప్ప అన్నారు. రాబోయే రోజుల్లో కూడా వీరి శక్తి మేరకు మండల అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. వీరితోపాటు మరో మాజీ ఎమ్మెల్యే సిద్దన్నగౌడ్ మనవరాలు వరాదంబను కూడా సన్మానించారు. నరసింహయ్య మనవడు ప్రభుత్వ కళాశాలకు 24ఎకరాల భూమిని దానం చేసిన వారికి కూడా సన్మానించారు. దివంగత మాజీ సమితి ప్రెసిడెంట్ కొడుకు వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపిపి నరసింహయ్య కుమారుడు అశ్వర్థనారాయణ, పూల శివకుమార్, ప్రధానోపాధ్యాయులు దాసన్నగౌడ్, కమలమ్మ, నూరుల్లాతోపాటు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆర్‌డి మల్లికార్జున, మధర్ సంస్థ అధినేత వీర భాస్కర్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దీంతోపాటు ఆర్కెస్ట్రా కమిటీ సభ్యులను కూడా మాజీ మంత్రి నర్సయ్యగౌడ్, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ కల్లప్ప ఘనంగా సన్మానించారు.

# ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు

బ్రహ్మసముద్రం జనవరి 26 ప్రభాతవార్త,


ఎంపిపిని సన్మానిస్తున్న టీచర్‌లు

మండంలోని పిల్లలపల్లి గ్రామంలో వున్న ప్రాథమిక పాఠశాలను జిల్లాపరిషత్ పాఠశాల మంజూరుకు కృషిచేసిన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతగా ప్రదానోపాధ్యాయుడు అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు గణతంత్రదినోత్సవం సందర్భంగా జండా అవిష్కరణ అనంతరం ఎంపిపికి సాలువాతో జ్ఞాపికను ప్రజ ంటేషన్ చేసి పూలమాలతో సత్కరించారు. గ్రామాభివృద్ధికి ఎవరో ఒకరు కృషిచేస్తేనే గ్రామాభివృద్ధి సాకారం అవుతుందని పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయడంలో కృషిచేసిన ఎంపిపికి ప్రతిఒక్కరు రుణపడివుండాలని అన్నారు.

# రా కదలి రా కార్యక్రమంను విజయవంతం చేయండి కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం జనవరి 26 ప్రభాతవార్త,


కార్యకర్తలతో మాట్లాడుతున్న కన్వినర్ శ్రీరాములు

27 తారీకున మన తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఉరవకొండలో రా కదలి రా కార్యక్రమం ద్వారా కార్యకర్తలతో బారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న సభకు మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున కదలి రావాలని ప్రతి గ్రామానికివెళ్లి తెదేపా మండలకన్వినర్ శ్రీరాములు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి రా కదలి రా కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

# మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైసీపీలోకి వచ్చిన యువకులు...

కణేకల్లు, జనవరి 26 ప్రభాతవార్త:


వైకాపాలోకి చేరుతున్న యువకులు...

రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో కణేకల్లు మండల కేంద్రానికి చెందిన యువకులు సల్మాన్, సమీర్, తాహీర్, గౌస్, ఆరీఫ్, ఖలీద్, సాదిక్, షకీర్, గౌస్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి పార్టీలో చేరిన వారికి వైసీపీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, ఎంపిటిసి వన్నూరుసాబ్, కేశపల్లి హనుమంతరావు, వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం....

రాయదుర్గం, జనవరి 26 ప్రభాతవార్త:


జూనియర్ సివిల్ జడ్జి రమ్య పథాకావిష్కరణ చేస్తున్న దృశ్యం...


జెండాను ఆవిష్కరిస్తున్న సిఐ శ్రీనివాసులు

రాయదుర్గం పట్టణంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో అర్బన్ సీఐ శ్రీనివాసులు, రాయదుర్గం జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి రమ్య త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజల ప్రాథమిక హక్కులతో పాటు విధులను సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేస్తూ భారత్‌మాతాకు జై అంటూ వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. అలాగే పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కొండయ్య, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ నామణి, సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ శ్రీనివాసులు, పంచాయితీరాజ్‌లో పంచాయితీ రాజ్ డిఈ, వ్యవసాయశాఖ ఏడి లక్ష్మనాయక్, జూనియర్ కళాశాల, పాఠశాలలతోపాటు వివిధ ప్రైవేటు పాఠశాలలలో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# పలు మసీదుల్లో రిపబ్లిక్ డే ఉత్సవాలు...

కణేకల్లు, జనవరి 26 ప్రభాతవార్త:


మసీదుల్లో వేడుకలు నిర్వహిస్తున్న ముస్లీం సోదరులు...

రిపబ్లిక్ డే సందర్భంగా శుక్రవారం రాయదుర్గం అందుగలమక్కా మసీదు మరియు ఈద్గామసీదునందు భారత దేశ పథకాన్ని ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భారత పౌరులందరూ ఈ సంబరాలు జరుపుకోవాలన్నారు. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా రిపబ్లిక్ డే జరుపుకుంటారన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి 1935 బదులు భారత గణతంత్ర దినోత్సవం అంటారన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం మరియు ఎంపిడిఓ కార్యాలయం వివిధ ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

- వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వాడకంవల్ల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త


గణతంత్ర దినోత్సవ వేడుకల దృశ్యం

మండల పరిధిలోని ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం పాఠశాల హెచ్ఎం నాగమంజుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు రామాంజినేయు లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఇంచార్జ్ హెచ్ఎం రామమోహన్ విద్యార్థులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతల గూర్చి వివరించారు. ఉపాధ్యాయులు బండి శ్రీనివాసులు ప్రతి పౌరుడు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అప్పుడే దేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా అవతరిస్తుందని తెలిపారు. మ్యాన్‌కైండ్ అగ్రిటెక్ సంస్థ మేనేజర్ వేణు పాల్గొని విద్యార్థులకు వాతావరణ కాలుష యం, ప్లాస్టిక్ వాడకంవల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సదరు సంస్థ సభ్యులు నరేంద్ర, కళ్యాణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏవీఆర్ పాఠశాలలో ఆకట్టుకున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ప్రత్యేక ఆకర్షణగా వివిధ వేషదారణల్లో చిన్నారుల నృత్యాలు

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త


జాతీయ జండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు

పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉదయం ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవానికి మధ్యగల తేడాను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన చిన్నారులు స్వతంత్ర పోరాట యోధుల వేషదారణల్లో చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు మాట్లాడుతూ భారతదేశ రాజ్యంగం ప్రపంచ దేశాన్ని అన్ని రాజ్యాంగాల్లోనూ విశిష్ట స్థానాని ్న సంపాదించుకొందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

# లత్తవరం, లత్తవరం తండాల్లో కోవిడ్-19పై అవగాహన

-కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త


నీటి ట్యాంకువద్ద మురికిను శుభ్రం చేస్తున్న వలంటీర్లు

మండల పరిధిలోని లత్తవరం, లత్తవరం తండా గ్రామంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రజలకు కోవిడ్-19పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని మహాత్మా డిగ్రీ, జూనియర్ కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ఆయా గ్రామాల్లో ప్రత్యేక శిబిరం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండవరోజు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మురికిను శుభ్రం చేశారు. కోవిడ్ పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగివుండి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ప్రభుత్వం సూచించే జాగ్రత్తలను తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్లు బసవరాజు, హనుమన్న, అడ్మిని స్ట్రేషన్ ఆఫీసర్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు లక్ష్మినారాయణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

- వివిధ సమస్య పరిష్కారానికి రూ.210 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ నాయకులు

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త


ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ సమస్యల పరిష్కారానికి 210 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం హర్షనీయమంటూ వైసీపీ నాయకులు శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వకర్త మూలగిరిపల్లి ఓబన్న, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్ తదితరులు మాట్లాడుతూ ఈనెల 23న ఆసరా కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాల్లోకి 4వ విడత ఆర్థిక సాయం జమ చేయడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఉరవకొండకు రాగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వాటి పరిష్కారానికి అవసరమైన 210 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చొరవతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, వార్డు సభ్యులు ఓబులమ్మ, పద్మావతి, వేల్పుల వాసుదేవుడు, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, నాయకులు పామిడి నూర్, జయరామ్, శీన, వడ్డే ఆంజనేయులు, జోగి అంజి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం కాంగ్రెస్ అభ్యర్థి కోసం ఎస్ఆర్ ఉమేష్ దరఖాస్తు...

రాయదుర్గం, జనవరి 26 ప్రభాతవార్త:


షర్మిలాను కలిసి దుర్గం టికెట్ తనకు కేటాయించాలని కోరుతున్న ఉమేష్.

రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కోసం డి.హీరేహాళ్ మండలంలోని సిద్దాపురం గ్రామానికి చెందిన ఎస్ఆర్ ఉమేష్ మొట్టమొదటి సారిగా దరఖాస్తు చేసుకున్నట్లు ఎస్ఆర్ ఉమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో పేర్కొంటూ శుక్రవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలాను కలిసి రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకు కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో రాయదుర్గం కాంగ్రెస్‌పార్టీ టికెట్‌ఆశిస్తున్న వారిలో మూడవ అభ్యర్థిగా ప్రచారంలోకి రానున్నట్లు తెలుస్తోంది. మొదటి వ్యక్తి రామచంద్రారెడ్డి కాగా, రెండో అభ్యర్థి వడ్డే చిన్నప్పయ్య, మూడవ వ్యక్తి ఎస్ఆర్ ఉమేష్ ఇతను బళ్లారి జిల్లాలోని ఒక్క రాజకీయ ఉద్దండుల సహకారం అందుకోసమే ఈయన కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం. రాజకీయ పరిణామాలు ఎలా మారుతున్నాయో వేచి చూడాల్సిందే.

# పోలీస్ స్టేషన్ ముందు గాయాలతో బాధిత కుటుంబం ఆందోళన..!

- పోలీసులు అధికార పార్టీకు వంతుపాడుతున్నారంటూ ఆరోపించిన బాధితులు- గాయపడిన వారిని బలంవతంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు- పోలీసు జీపుకు అడ్డం పడుకొని నినాదాలు చేసిన బాధిత కుటుంబ మహిళలు


పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న టీడీపీకు చెందిన బాధిత కుటుంబం,ఆందోళన చేస్తున్న దాడిలో గాయపడిన వారిని బలంవంతంగా ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం, ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసు జీపుకు అడ్డుపడుకున్న మహిళలు

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త

అధికార పార్టీకు చెందిన నాయకులు తమపై దాడిచేసి గాయపర్చారంటూ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకు చెందిన టీడీపీ నాయకుడు ఎం.సి. మారెన్న కుటుంబం శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి ఆందోళన నిర్వహించింది. జీవాలను పట్టుకురావడానికి తాము కాలనీలోకి వెళ్లిన సమయంలో పాత కక్షలను మనసులో పెట్టుకున్న అధికార వైసీపీకు చెందినపెన్నయ్య,శ్రీకాంత్,ఎర్రిస్వామి, లక్ష్మయ్య, అంజినయ్య, వెంకటేశులు, బాలాజీ తదితరులు తమపై కట్టెలు, కత్తులతో దాడిచేసి గాయపర్చడమేకాకుండా తమకారును కూడా ధ్వంసం చేశారని బాధితులు ఎం.సి.మారెన్న, అతనికొడుకు శ్రీనివాసులు ఆరోపించారు. ఇదివరకే తమపై దాడి చేసినపుడు పోలీసులు తమ పిర్యాదు ఆధారంగా వారిపై కేసునమోదు చేసి కఠిన చర్యలు తీసుకొని వుంటే మళ్లీ తమపై ఈ దాడి జరిగేది కాదన్నారు. పోలీసులు అధికార పార్టీ నాయకులకు వంతు పాడుతున్నారని మమ్మలి ్న చంపినా స్పందించే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం జరిగేంతవరకు కదిలేది లేదని ఇక్కడే మాప్రాణాలు పోవాలంటూ పోలీస్‌స్టేషన్ ముందు శ్రీనివాసులు గాయాలతో పడుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు వారి సర్దిచెప్పి ఆసుపత్రికి తరలించేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. ఇంతలో అక్కడికి చేరుకున్న సీఐ తిమ్మయ్య సిబ్బంది గాయపడిన వారిని బలవంతంగా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా పోలీసు జీపుకు బాధిత కుటుంబీకుల మహిళలు అడ్డం పడుకొని పోలీసులకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈక్రమంలోనే పోలీసులు వారిని పక్కకు లాగేసి గాయపడిన శ్రీనివాసులు, మారెన్నలను ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

**ఘర్షణపై ఇరువర్గాలకు చెందిన 8 మందిపై కేసు, రిమాండ్:**

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో జరిగిన ఘర్షణ ఘటనపై ఇరువర్గాలకు చెందిన 8 మందిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చి మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ యం.తిమ్మయ్య తెలిపారు. డ్రైవర్స్ కాలనీలకు చెందిన మోండి శ్రీకాంత్, శ్రీనివాసులు గత ఏడాది నవంబర్ 16న గొడవ పడ్డారని కత్తులతో పరస్పరం దాడి చేసుకున్నారని దీంతో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నెలరోజుల తరువాత మరొక మారు ఇరువర్గాలకు చెందిన మహిళలు అరుచుకోగా ఘటనపై 160 కింద కేసు నమోదు చేశామన్నారు. జనవరిలో మోండి శ్రీకాంత్ కుటుంబ సభ్యులు యం.సి.మారెన్న ఇంటిపైకి వెళ్లి దాడిచేసిన ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. ఈక్రమంలోనే శనివారం మోండి శ్రీకాంత్ కుటుంబం ఎం.సి.మారెన్న, అతని కొడుకు శ్రీనివాసులుపై దాడి చేశారన్నారు. ఈ ఘటనపై ఇరువర్గాలకు చెందిన శ్రీకాంత్‌తోపాటు మరో ఆరుమంది, శ్రీనివాసులు, తిరుమలేష్‌లపై కేసు నమోదుచేసి అరెస్టుచేసి కోర్టుకు హాజరుపర్చి రిమాండ్‌కు తరలించామని సీఐ యం.తిమ్మయ్య వివరించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త


గణతంత్ర దినోత్సవం సందర్భంగాజెండాకు వందనం చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ఉన్నం క్యాంపు కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేసిన మాజీ శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఉ పాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, మాజీ మంత్రి పరసారత్నం, అబ్జర్వర్ నాగేశ్వరరావు యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు విచ్చేసిన వారికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే పాదయాత్రతో వైసిపిలో జోరు

బుక్కపట్నం రూరల్, జనవరి 26 ప్రభాతవార్త:

పుట్టపర్తి ఎమ్మెల్యే నిర్వహిస్తున్న విజయ సంకల్ప పాదయాత్ర తో వైసిపి శ్రేణులలో నూతన ఉత్సాహం పుంజుకుంది.బుక్కపట్నం మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాదయాత్ర లో ప్రజలు కార్యకర్తలు పూల పరుపులతో టపాసులు కాల్చారు గజమాలతో,హారతులతో ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 193నింపడంలో ఎనలేని కృషి చేశానని ,రైతు భరొస ,ఎన్‌హెచ్ 44 ,సీసీరొడ్డు,ఇండ్లు లాంటి ఎన్నో సంక్షేమ పధకాలు ఇచ్చామని తెలిపారు.వచ్చె ఎలెక్షన్ లో జగన్ అత్యధిక మేజారిటితొ గెలుస్తాడని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్‌రెడ్డి ,శ్రీలత గోవర్దన్‌రెడ్డి,సరపంచ్ నాగలక్షి,అమ్మరాజు,మండల కన్వినర్ సుధాకర్ రెడ్డి,అవుటాల రమణ రెడ్డి,మల్లికార్జున, పతాంజలిస్వామి, ఈశ్వర్,నారాయణస్వామి,చింతకాయల నరేష్.తదితరులు పాల్గొన్నారు.

# తేదేపా ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మడకశిర జనవరి 26 ప్రభాతవార్త;


జెండాను ఆవిష్కరిస్తున్న తేదేపా నాయకులు

పట్టణంలోని బాలాజి నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం 75 గణత ంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారథి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, భక్తర్, శ్రీనివాసులు, నాగరాజు, తిమ్మరాజు, కృష్ణనాయక్, చిన్నప్ప, డీలర్ చంద్ర, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మడకశిర జనవరి 26 ప్రభాతవార్త;


జెండాకు వందనం చేస్తున్న బిజేపి నాయకులు

పట్టణంలోని పెనుకొండ రోడ్డులోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో బిజేపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం గణత ంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నాయకులు ఎందరో పోరాడి మనకు స్వాతంత్ర్యం అందించారని ఆ త్యాగధనుల స్ఫూర్తితో మన నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంఛార్జ్ కెఆర్‌వి.గుప్తా, కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డ్ కన్వీనర్ సుబ్బరాయుడు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నారాయణప్ప, పట్టణ అధ్యక్షుడు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మఠం లక్ష్మీనారాయణ, భానుధాస్, నరసింహప్ప, విరూపాక్షి, శివరాంరెడ్డి, మెళవాయి నాగరాజు, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశ భక్తిని అలవర్చు కోవాలి

- ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

పావగడ, జనవరి 26 ప్రభాతవార్త



విద్యార్థి దశలోనే దేశ భక్తిని అలవర్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం పావగడ పట్టణంలో జరిగిన 75వ రిపబ్లిక్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో తల్లిదండ్రులకు గౌరవాన్ని తేవాలని సూచించారు దేశ భక్తిని అలవర్చుకుని దేశ సేవ కోసం పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరదరాజు, ఈఓ జానకిరామ్, ఏఇఇ సురేష్, తాలూకా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ ←

# కురుబ ఉద్యోగుల సంక్షేమసంఘ క్యాల్యెండర్ విడుదల చేసిన ఆర్జె రత్నాకర్

పుట్టపర్తి రూరల్, జనవరి 26 ప్రభాతవార్త

జిల్లా కురుబ ఉద్యోగసంక్షేమసంఘ ఆధ్వర్యంలలో క్యాల్యెండర్ ను డైరీలను మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్ నివాసం వద్ద విడుదల చేశారు.ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలు పనిచేయడంలో ధిటుగా వుండాలని సమాజానికి మీ ద్వారా మంచి జరగాలని తెలిపారు.ఈకార్యక్రమములో కురుబ సంఘ నాయకులు శివ,కందుకూరి నాగభూషణ,ఎర్రబల్లి ఆదినారాయణ,సురేష్‌బాబు,బాబయ్య,మల్లికార్జున తదితరులు సాల్గొన్నారు.

# కనుముక్కల గ్రామంలో వైసీపీకి షాక్.. వంద మంది టిడిపిలోకి చేరిక

చెన్నేకొత్తపల్లి, జనవరి 26 ప్రభాతవార్త


పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో వైసీపీకి పెద్ద షాక్ తగిలింది. గ్రామానికి చెందిన సుమారు 45 కుటుంబాలవారువైసీపీ నుంచి టిడిపిలోచేశారు.మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో వారు టిడిపితీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వారికి పార్టీకండువాలువేసి సాదరంగాఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి పరిటాలసునీ త మాట్లాడుతూ.. టిడిపి నాయకులు వారిని కలుపుకుని పోవాలనిసూచించారు. మనందరి లక్ష్యం ఒక్కటేనని రాప్తాడుతోపాటు రాష్ట్రంలో టిడిపి జెండా ఎగరాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. వైసీపీలో కొందరు నాయకుల పెత్తనంతో తమకు ఎలాంటి న్యాయం జరగలేదని అందుకే పార్టీ మారుతున్నట్లు చెప్పారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న ఎంఈఓ మధుమోహన్

కంబదూరు,జనవరి 26,ప్రభాతవార్త:


ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎంఈఓ

గణతంత్ర దినోత్సవ సందర్భంగా కంబదూరు మండల విద్యాశాఖాధికారి మధన్‌మోహన్ ఉత్తమ అవార్డు పురస్కారం శుక్రవారం జిల్లా కలుక్టర్ గౌతమి చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయ సంఘాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.మండల విద్యాధికారి మధుమోహన్ ఉత్తమ మండల విద్యాధికారిగ ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. మృధుస్వభావి,అంకితభావంతో అయన సేవలు కీర్తించ తగినవని ఆయన కలెక్టర్ యేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు తిప్పేస్వామి,రామాంజనేయులు, నాగరాజు,మల్లికార్జున,జిలాన్,మర్రిస్వామి,సుధాకర్,జయలక్ష్మి,అక్కులప్ప,నారాయణ,మారెప్ప,1998 డీఎస్సీ ఉపాధ్యాయులు,హనుమంతరాయుడు, నాగరాజు,గోవిందప్ప,సుబ్బారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

# శారద విద్యవిహార్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కంబదూరు,జనవరి 26,ప్రభాతవార్త:


గణతంత్ర దినోత్సవ వేడుకల దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ శారద విద్య విహార్ ప్రవేట్ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఘశాల ప్రిన్సిపల్ రవికుమార్ జాతీయ జండాను అవిస్కరించారు.అనంతరం ఈయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం గాంధీజీ,సుభాస్ చంద్రబోస్ వంటి దేశ నాయకుల చేసిన త్యాగాన్ని విద్యార్థులకు వివరించారు.ప్రధానంగా అంబేడ్కర్ భారతరాజ్యాంగం తయారి తదితరఅంశాల గూర్చి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు.అనంతరం పాఘశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పరీక్షల్లో ప్రత్యేక ప్రతిభకనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న డిప్యూటీ తాహాశీల్దార్

కంబదూరు,జనవరి 26,ప్రభాతవార్త:


ఉత్తమ అవార్డు అందుకున్న దృశ్యం

మండలంలో డిప్యూటీ తహాశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న నారాయణస్వామి వృత్తిలో భాగంగా రెవెన్యూ శాఖలో స్పందన అర్జిలను సకాలంలో పరిష్కరించడం,పాసు పుస్తకాలు మోటివేషన్ వంటి అంశాల్లో ప్రత్యేక ప్రతిభ కనపరిచినందున అనంతపురం జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అయన జిల్లా కలెక్టర్ గౌతమి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

06ATP27_06ATP27.qxd 26-01-2024 PM 10:51 Page 1



# 62 మందికి ఉత్తమ అవార్డులు





పుట్టపర్తి, జనవరి 26, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం వైభవంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 62 మంది వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు ఉత్తమ అవార్డులు అందించారు. వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఈ అవార్డులను పంపిణీ చేయడం జరిగింది. అవార్డులు అందకున్న పలువురు అధికారుల దృశ్యాలు.

## ఎస్‌పి కార్యాలంయలో ఘనంగా గణతంత్ర వేడుకలు

పుట్టపర్తి, జనవరి 26, ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ చేస్తున్న అదనపు ఎస్‌పి

జిల్లాపోలీస్ కార్యాలయం నందు 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు ముఖ్యఅతిథిగా హాజరై జెండావిష్కరణచేశారు. అనంతరం ఆయన జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దిన్సోవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి విజయ్‌కుమార్, ఎఓ సుజాత, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, సిసి రాఘవేంద్ర, పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

రొద్దం, జనవరి 26 ప్రభాతవార్త



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బికె.పార్థసారది

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలకేంద్రమైన రొద్దం తేదేపా కార్యాలయంలో బికె.పార్థసారధి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బికె. మాట్లాడుతూ.. ఎందరో మహానుభావులు త్యాగ ఫలమే ఈ పండుగ అన్నారు. ప్రతి ఒక్క భారతీయుడు గర్వించ దగ్గ రోజని ఎందరో మహానీయులు వారి ప్రాణాలను త్యాగం చేసి గణతంత్ర వేడుకలను మనకు ఇచ్చారని జాతిని కొనియాడడం జరిగింది. అనంతరం మండల వ్యాప్తంగా తేదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో మనందరికీ స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెనుకొండ, జనవరి 26 ప్రభాతవార్త



జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న బికె, తదితరులు

భారతదేశం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో కలెక్టర్ అపూర్వ భారత్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సవిత

నగర పంచాయితీ కార్యాలయంలో చైర్మన్ ఉమర్ ఫరూక్ కమిటీ వంశీకృష్ణ భార్గవ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ సురేష్‌బాబు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శివశంకరప్ప, డిఎస్పీ కార్యాలయంలో డిఎస్‌పి కాశిం పీరా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై రాజేష్‌లు జెండా వందనం చేశారు. ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాలలో హై స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి జెండా వందనం చేశారు. ఈసందర్భంగా సీనియర్ పార్టీ నాయకులను పూలమాలలు వేసి శాలువాతో బికె ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత కార్యాలయంలో ఆమె జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలను పంచి పెట్టారు. అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం చేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖాధిపతులు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు.

## షర్మిల పర్యటనను విజయవంతం చేయండి

సోమందేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త



రంగేపల్లి గంగాధర్

ఆంధ్రప్రదేశ్ నూతన పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అనంత పర్యటనను కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యసాయిజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగేపల్లి గంగాధర్ పేర్కొన్నారు. ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఆత్మీయ సమ్మేళన సభ కార్యక్రమం అనంతపురం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంత జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా 2024 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ప్రత్యేక సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తాడిమర్రి, జనవరి 26 ప్రభాతవార్త :** మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలపరిషత కార ఆయలయం లో ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి జెండా ఎగురవేసిజాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే ఉన్నతపాఠశాల హెచ్‌ఎం రాజ్య లక్ష్మి గ్రంథాలయంలో లైబ్రేరియన్ శ్రీనివాస్‌నాయక్ జెండా ఎగురవేశారు. ఎమ్మార్సి కార్యాలయంలో ఎంఈఓ కృష్ణమోహన్, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ జరిగింది.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మడకశిర టౌన్, జనవరి 26 ప్రభాతవార్త



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న శ్రద్ధ స్కూల్ చైర్మన్ న్యాయవాది రాధాకృష్ణ

మండల పరిధిలోని శ్రద్ధ ఇంటిలేక్ట్యువల్ స్కూల్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శ్రద్ధ స్కూల్ చైర్మన్ న్యాయవాది రాధాకృష్ణ శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శ్రద్ధ ఇంటెలెక్చువల్ స్కూల్‌కు ఎన్‌సిసి మంజూరు కావడం జరిగింది. నియోజకవర్గంలోనే ప్రథమంగా ప్రవేశ పెట్టడం జరిగింది. విద్యార్థులు ఎన్‌సిసిలో ట్రైనింగ్ పొందితే క్రమశిక్షణతోపాటు సర్టిఫికెట్‌ను పొందవచ్చు అన్నారు. సర్టిఫికెట్ ఉంటే విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ పొంది మంచి ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. ఎన్‌సిసి ప్రవేశ పెట్టినందుకు విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషంస వెలిబుచ్చారు.

## ఉత్తమ ఎస్ఐగా నాగస్వామి

తాడిమర్రి, జనవరి 26 ప్రభాతవార్త



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న ఎస్ఐ నాగస్వామి

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తాడిమర్రి ఎస్ఐ నాగస్వామికి ఉత్తమ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా అవార్డు లభించింది. శుక్రవారం పుట్టపర్తిలో జరిగిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎస్ఐ నాగస్వామికలెక్టర్ అరుణ్‌కుమార్ నుంచి అవార్డు అందుకున్నారు. అలాగే తాడిమర్రి ఎండిఓ విజయలక్ష్మి కూడా కలెక్టర్ నుంచి అవార్డును అందుకున్నారు. ఎమ్మార్సి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ముంటిమడుగు కిరణ్‌కు ఉత్తమ ఆపరేటర్‌గా అవార్డు లభించింది. కిరణ్‌కు అవార్డు రావడం పట్ల ఎంఈఓ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు, తాడిమర్రి ఆశర్య వైశ్య సంఘం వారు శుభాకాంక్షలు తెలియజేశారు. డిఇఓ మీనాక్షి అవార్డు అందజేశారు. అవార్డు అందుకున్న వారికి పలువురు నుంచి ప్రశంసలు అందాయి.

## నూతన కాంగ్రెస్ కమిటీ ఎంపిక

అగళి, జనవరి 26 ప్రభాతవార్త



కమిటీని ఎంపిక చేసిన దృశ్యం

అగళి మండల నూనత కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, కన్వీనర్ లోకేష్ ఆద్వర్యంలో ఈ కమిటీని ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిలుగా నర్సప్ప, నరసింహయ్య, లక్ష్మీకాంత్, నరసింహప్ప, హనుమంతరాయ, గౌడ, రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా లింగమ్మ, ఎన్ఎస్‌యుఐ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా అశ్వర్థ్, బిసి సెల్ మండల అధ్యక్షులుగా నర్సెగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సన్నప్ప, ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్రనాయక్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా శివకుమార్, సోషల్ మీడియా మండల అధ్యక్షులుగా భీమరాజు, మైనార్టీ అధ్య క్షులుగా జక్రియ, బలిజ సంఘం అధ్యక్షులు రేణుకేశ్వర్ తదితరులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అగళి, జనవరి 26 ప్రభాతవార్త



పతాక ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

గణతంత్ర దినోత్సవ వేడుకలు అగళి కెజిఎ గుప్తా కళాశాలలో ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ రఘురామ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిపి రేణుకా కామరాజుతోపాటు ఎంపిడిఓ రవి ప్రసాద్ తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు జమానుల్లాఖాన్, అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివానంద, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ లావణ్య, సింగిల్ విండో బ్యాంకులో అధ్యక్షులు జయరామప్ప, సచివాలయాల్లో కార్యదర్శిలు, సర్పంచులు పతాక ఆవిష్కరణ చేశారు. అగళి బాలుర వసతి గృహంలో వార్డెన్ సికిందర్ బాషా పతాకావిష్కరణ చేశారు. జనవరి 26 సందర్భంగా రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించిన సూపరింటెండెంట్ సుబ్బారావు, అటెండర్ రాజు విఆర్‌ఓలకు ఆర్ఐలను ఉత్తమ సేవలు అందించిన వారిగా గుర్తించి కలెక్టర్ అవార్డులను ప్రధానం చేశారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న డిప్యూటి తహశీల్దార్ బి.రాము



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున డిప్యూటి తహశీల్దార్ రాము

గుంతకల్లు టౌన్, జనవరి 26 ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డిప్యూటి తహశీల్దార్ బి.రాము ఉత్తమసేవా పురస్కారానికి ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సేవా పురస్కారాలను ప్రకటించింది. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి చేతుల మీదుగా అనంతపురంలో ఉత్తమ సేవా అవార్డును డిప్యూటి తహశీల్దార్ బి.రాము అందుకున్నారు. రెవెన్యూ విభాగంలో స్పందన, కోర్టు కేసుల విషయాల్లో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

## వైసిపిని సాగనంపడమే బిసిల ధ్యేయం

- రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే టిడిపి-జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావాలి
- చంద్రబాబేముఖ్యమంత్రి కావాలి

మడకశిర టౌన్, జనవరి 26 ప్రభాతవార్త



జయహో బిసి కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారధి



జయహో బిసి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అచ్చన్నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమద్దిరంగయ్య ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో యాదవ కళ్యాణ మండపంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యసాయి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, మడకశిర పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం వాల్మీకి సర్కిల్ నుంచి యువ కళ్యాణ మండపం వరకు దాదాపు 1500 బైకులతో ర్యాలీ నిర్వహిస్తూ జయహో బిసిల కార్యక్రమానికి వేలాది సంఖ్యలో పసుపు జెండాలు, జనసేన జెండాలు చేతిలో పట్టుకొని తరలి వెళ్ళారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడమే లక్ష్యమని బిసి నేతలు చెప్పారు. తొలుత ఎన్టీఆర్,జ్యోతి బాపూలే చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారధి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ.. జగన్ మన బిడ్డ కాదు, క్యాన్సర్ గడ్డ అని 74 బిసి వర్గాలు, 5వేల మంది బిసి సోదరులపై జగన్‌ప్రభుత్వం దాడిచేసిందని విమర్శించారు. ఆరోగ్యశ్రీతోపాటు 32 సంక్షేమ కార్యక్రమాలు ఆపేసి బిసిలను మోసం చేశారన్నారు. చంద్రన్న భీమా ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షలు, సహజ మరణానికి 2 లక్షలు ఇచ్చాము వాటిని రద్దు చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి అన్ని పథకాలుకి పోయాయని జగన్‌రెడ్డి ఎ క్కడ బటన్ నొక్కుతున్నాడో, ఎవరెవరికి పడుతున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మీ బిడ్డ మీ బిడ్డ అని పదేపదే చెప్పే జగన్ మన మన బిడ్డ కాదు, క్యాన్సర్ గడ్డ అని అభివర్ణించారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే టిడిపి-జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావాలి రాష్ట్రానికి చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలి అని తెలియజేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 26 మందికిపైగా బిసిలు హత్యకు గురయ్యారని, 650 మంది టిడిపి నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. బిసి సబ్ ప్లాన్ నిధుల నుంచి సుమారు రూ.34వేల కోట్లుమళ్లించారని ఆరోపించారు. బిసి కార్పోరేషన్‌కు రూపాయి కూడా ప్రభుత్వం కేటాయించలేదని విమర్శించారు. బిసిలు బలమీనులు కాదని, వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అబ్జర్వర్‌పార్థసారధిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు శ్రీనివాసమూర్తి, అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రాధాకృష్ణ, రొద్దం నరసింహులు, చిన్నప్పయ్య,గోవిందప్ప, కౌన్సిలర్లు నరసింహారాజు, శ్రీనివాసులు, హనుమంతు, ఉమాశంకర్, శీనప్ప,జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, తెలుగుయువత నాయకులు తిమ్మరాజు, సర్పంచునాగరాజు, రామాంజినేయులు, కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్ సుబ్బారెడ్డి,రవీంద్రారెడ్డి, డాక్టర్ కృష్ణమూర్తి, బేగార్లపల్లి రవి, జనసేన నాయకులు శివాజీ, యశ్వంత్, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గుంతకల్లు టౌన్, జనవరి 26 ప్రభాతవార్త



క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

పట్టణంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలలు, కళాశాలలు, తదితర ప్రాంతాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్, తహశీల్దార్, ఎంపిడిఒ, పోలీసుస్టేషన్, ఆర్టీఒ, సెబ్, ఆర్టీసి బస్టాండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం ద్వారా అందరికి సమాన న్యాయం, విద్య, వైద్యం దక్కుతుందని వక్తలు పేర్కొన్నారు. ఇది జాతీయ పండుగ అని భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా పెద్దదని కొనియాడారు. భారత స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహనీయులను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గుత్తి, జనవరి 26 ప్రభాతవార్త



మున్సిపల్ చైర్‌పర్సన్ పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకం రెపరెపలాడింది. స్థానిక గాంధీచౌక్ వద్ద మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వలిసాహెబ్, హుసేన్‌పీరా, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పతాకావిష్కరణ గావించారు. రాజీవ్ సర్కిల్‌లో రాయల వి గ్రహం వద్ద బలిజ సంఘం అధ్యక్షులు బండి సత్య, పులికొండ, సురేష్‌లు జాతీయ పతాకావిష్కరణ గావించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ శ్రీనివాసులు, పోలీసుస్టేషనలో సిఐ వెంకటరామిరెడ్డి, సెబ్ స్టేషన్‌లో సిఐ శుభకుమార్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంపిపి విశాలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో డిఇ రాజ్‌కుమార్, సబ్‌జైలులో సూపరింటెండెంట్ మహేం ద్ర, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్‌బాష, వ్యవసాయ కార్యాలయంలో ఎడిఎ వెంకటరాముడులు పతాకావిష్కరణ గావించారు. అదేవిదంగా రైల్వేడీజిల్‌షెడ్‌లో సీనియర్ డిఎంఇ రమేష్, స్టేషన్‌లో మేనేజర్ సురేష్‌బాబు, అనంతపురం రోడ్డులోని మదరసాలో మౌలానా అబ్దుల్‌హక్, పెన్షనర్ల కార్యాలయంలో అధ్యక్షులు అబూబకర్, కుళా ్లయిబాబు, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ రవినాయక్, కోర్టు ప్రాంగణంలో ఎడిజె సాదుబాబు, సీనియర్ జడ్జి కాశీవిశ్వనాథ్, జెఎఫ్‌సిఎం దీప్తి, మార్కెట్‌యార్డులో సునీలాయాదవ్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ ఢిల్లీశ్వరి, గుత్తి ఆర్ఎస్ పాఠశాలలో వైస్‌చైర్మన్ వరలక్ష్మి, వార్డు, గ్రామసచివాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో పతాకావిష్కరణ ఘనంగా జరిగింది.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న జగన్..!

-ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి

-కొనకొండ్లలో 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబుల పంపిణీ

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త



విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యమంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ సీయం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా 4,34,285 మంది విద్యార్థులకు 620 కోట్ల రూపాయలు విలువచేసే ట్యాబులను పంపిణీ చేస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పాడు నందిస్తున్నారన్నారు. స్టడీ మెటీరియల్ నింపిన ట్యాబులు విద్యార్థుల మార్గనిర్ధేశనం చేయనున్నాయన్నారు. ట్యాబులు విద్యార్థుల దృష్టికి మరల్చుతున్నాయనే అభిప్రాయాన్ని నిరాకరిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలు వాటిని ఉపయోగించే విధానాన్ని ట్రాక్ చేయగలరని అన్నారు. రాబోయే 20 సంవత్సరాల్లో విద్య, ఉద్యోగ, మార్కెట్ యొక్క ముఖభాగం పూర్తిగా మారుతుందన్నారు. కార్పొరేట్ విద్యాలయాల కంటే మెరుగైన వసతులను నేడు ప్రభుత్వ కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు రామాంజినేయులు, ఎంపీటీసీ మునెయ్య, మద్దయ్య, పాపన్న, వైసీపీ నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, రామచంద్ర, లాలెప్ప, గురు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కానిస్టేబుల్‌కు ఉత్తమ సేవా పురస్కారం

గుత్తి, జనవరి 26 ప్రభాతవార్త



అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్

గుత్తి అర్బన్ పోలీసుసర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అరుణ్‌కుమార్ అనే కానిస్టేబుల్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన జిల్లా ఎస్‌పి అను బ్రరాజన్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తన కృషిని గుర్తించి సహకరించిన సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ నబీరసూల్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న విశ్వేష్‌కు పురస్కారం లభించింది. వీరిరువురిని ఆయా శాఖల సిబ్బంది అభినందించారు. మండలంలోని శ్రీపురం గ్రామంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జగదీష్ జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇందుకు సహకరించిన ఎడిఎ వెంకటరాముడు, ఎఒ ముస్తాక్‌అహమ్మద్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను సిబ్బంది అభినందించారు.

## ఉరవకొండలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- డా॥బి.ఆర్.అంబేద్కర్, స్వతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త



జండా ఎగురవేస్తున్న తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి



జండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్



జండా ఎగురవేస్తున్న కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్



లయన్స్ క్లబ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల దృశ్యం

ఉరవకొండలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గాకళ్యాణి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ జండా ఎగురవేయగా ఎంపీపీ యం.నరసింహులు, ఎంఈఓలు హెచ్.ఈశ్వరప్ప, రమాదేవి, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్, ఏపీఓ విమల, ఎంపీటీసీలు హాజరయ్యారు. మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ జండా ఎగురవేయగా సర్పంచ్ మీనుగ లలిత, వార్డు సభ్యులు, పలువురు అతిధులు హాజరయ్యారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంవద్ద బి.నాగేంద్రబాబు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంవద్ద ఏడీఏ పద్మజ, రైతు భరోసా కేంద్రంవద్ద ఏఓ శుభకర్, గృహనిర్మాణశాఖ కార్యాలయం ముందు డీఈఈ హనుమప్ప, టౌన్ బ్యాంకులో నూతన అధ్యక్షుడు చంగల మహేష్, అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌వద్ద సీఐ యం.తిమ్మయ్య, విశ్రాంత ఉద్యోగుల భవనంవద్ద అధ్యక్షులు కె.క్రిష్టప్ప, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్.మమత, చిన్నముష్టూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ, ప్రభుత్వ ఐటీఐ కళాశాలవద్ద ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు, ఎంఆర్‌సీలో ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప, లయన్స్‌క్లబ్‌లో క్లబ్‌లో అధ్యక్షులు యం.సి.జయకృష్ణ జండా ఎగురవేశారు.

## ఉరవకొండ రూరల్ సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్‌కు ప్రతిభా పురస్కారం

- పాల్తూరు, బెలుగుప్ప, కూడేరు ఎస్ఐలకు కూడా..
- 75వ గణతంత్ర దినోత్సవంలో అందుకున్న పోలీసుల అధికారులు



ప్రశంసా పత్రాలతో రూరల్ సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్, పాల్తూరు, బెలుగుప్ప, కూడేరు ఎస్ఐలు యం.తిప్పేంద్ర నాయక్, జి.శివ, ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకుగాను ఉరవకొండ రూరల్ సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్, పాల్తూరు ఎస్ఐ యం.తిప్పేంద్రనాయక్, బెలుగుప్ప ఎస్ఐ జి.శివ, కూడేరు ఎస్ఐ ఎస్.సత్యనారాయణ పురస్కారాలు అందుకున్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవంలో వారు జిల్లా కలెక్టర్ బి.గౌతమి, ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురస్కారాలు దక్కడం తమ బాధ్యతను మరింత పెంచిందని ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు - రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కదిరి, జనవరి 26 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు వివిధ సంస్థల్లోని ప్రైవేట్ ఉద్యోగులు, మదరస్సాలో సైతం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జెండా వందనంతో తమ దేశ భక్తిని చాటుకున్నారు. పలువురు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు గణతంత్ర వేడుకల సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ వంశీ కృష్ణ, తహశీల్దారు కార్యాయలంలో తహశీల్దారు సుశీల, వ్యవసాయ కార్యాలయంలో ఏడి సత్యనారాయణ, ఆర్టిసి సంస్థలో డిఎం మైనుద్దీన్, కోర్టు ఆవరణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మల్లికార్జున, డిఎస్పి కార్యాలయంలో డిఎస్పీ శ్రీలత, పట్టణ స్టేషన్‌లో సిఐ నారాయణరెడ్డి, ప్రైవేట్ పాఠశాలలో బ్లూమూన్ పాఠశాలలోని విద్యాసంస్థల చైర్మన్ అంజి శివశంకర్, వాల్మీకి పాఠశాలతలో డైరెక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి, మదరసా రబ్బానియాలో మతపెద్దలతోపాటు జనసేన కార్యాలయంలో భైరవ ప్రసాద్, బిజెపి కార్యాలయంలో తలుపుల గంగాధర్‌లు జెండా ఆవిష్కరణ చేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్ మాట్లాడుతూ.. కదిరి పట్టణ ప్రజలకు గణతంత్ర దినోఎత్స వ శుభాకంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడు తూ.. ఎందరో మహానుభ్యావుల కృషి ఫలితమే మనకు 1950 జనవరి 26న అతిపెద్ద రాజ్యాంగం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ప్రతి యేడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపకుంటు న్నామ న్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అమె పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్క మిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు, కిన్నెర కళ్యాణ్, కాసిం, ఓం ప్రకాష్, ఇస్మామ యిల్, వైసీపీ నాయకులు సాధిక్, శంకరలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు,



మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పరకి నజిమున్నీసా సాధిక్

### ఆటోమోటివ్ టెక్నాలజీ కోర్సులో ప్రతిభ చాటిన మోడల్ స్కూల్ విధ్యార్థులు -విద్యతోపాటు తన సత్తా చాటిన విధ్యార్థులు

నల్లచెరువు,

జనవరి 26, ప్రభాతవార్త:

నేటి విధ్యార్థులు రేపటి ఇస్రో శాస్త్రవేత్తలుగా తమ తెలివితేటలను ఉపయోగించి రైతులకు ఉపయోగపడే పరికాలను తయారు చేసి మండల కేంద్రంలోని ఏపి మోడల్ సూ ్కల్ విధ్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆటోమోటివ్ టాక్నాలజీ కోర్స్ ఉపాధ్యా యురాలు కె. సల్మా మాట్లాడుతూ విధ్యార్థులతో నైపుణ్యాన్ని పెంపొందించి విద్యార్థులచే ప్లాంట్ ఇరిగేషన్, వాటర్ స్ప్రింకర్స్, రోబోట్‌ను తయారు చేపించామన్నారు. వ్యవసాయంలో ఈ రోబో ట్ రైతులను ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తక్కువ ఖర్చులో తక్కువ సమయంలో రైతులు తమ పనులు చేసే విధంగా ఈ రోబోట్ పనిచేస్తుందని తెలిపారు. రోబోట్‌ను తయారు చేసిన 9వ తరగతి విధ్యార్థులు విష్ణువర్ధన్, ధరణికుమార్, తేజస్వినిలను అభినందించారు. తమ పాఠశాలలో ఉన్నటువంటి ఏటిఎల్ ల్యాబ్ పరికాలను ఉపయోగించి ఈ రోబోట్లను తయారు చేసినట్లు విధ్యార్థులు పేర్కొన్నారు. ఇందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణా ప్రతాప్ నాయక్ ఎంతగానో సహకరించారని, విద్యార్థులను ప్రోత్సహించారనీ పేర్కొన్నారు. ఆయన సహకారంతో ఈ ప్రాజెక్టును ఏటిఎల్ మార్థన్(2023-24 )లో ప్రదర్శిం చబోతున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సాంఘీక వైజ్ఞానిక ప్రదర్శలలో ఈ పాఠశాల నుండి పాల్గొని తమ ప్రాజెక్టులు ప్రదర్శించారని పేర్కొన్నారు. అనంతరం శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారిని ప్రిన్సిపల్ రాణా ప్రతాప్ ఏటిఎల్ ఇన్‌చార్జ్ ఎస్. బాబాను ప్రత్యేకంగా విద్యార్థులను గైడ్ ఉపాధ్యాయురాలు సల్మాన్‌ను అభినందించి వారికి ప్రశంస పత్రాలను అందజేసినట్లు తెలిపారు.



ఆటోమెటిక్ టాక్నాలజీతో తయారుచేసిన విన్యాస ప్రదర్శనలను పరిశీలన చేస్తున్న ఉపాధ్యాయురాలు కె. సల్మా

## గృహనిర్మాణ శాఖ కార్యాలయంపై ఎగరని జాతీయజెండా

నల్లమాడ జనవరి 26 ప్రభాతవార్త,

75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం దేశవా ్యప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలో సైతం ప్రభ్వుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా స్వాంతంత్ర్య పోరాటాల వెనుక సమరయోధుల కృషి వుంద న్నారు. వారు చేసిన అవిరళ కృషి సమర యోధుల కృషికి నిజమైన గుర్తింపు ఇచ్చినట్లు అని స్మరించుకున్నారు. అయితే మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న గృహనిర్మాణ శాఖ కార్యాలయంపై జాతీయజెండా ఎగరవేయకపోవడం గమనార్హం. ఈ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్‌తో పాటు వర్కిన్‌స్పెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, విధు లు నిర్వహిస్తున్నారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకల రోజు పై సిబ్బంది ఒక్కరూ కూడ కార్యాలయానికి హాజరు కాకపోవడంతో కార్యాలయ తలు పులు మూతడ్డాయి. ఇది చూసిన పలువురు హౌసింగ్ అధికారులకు గణతం త్ర్య దినోత్సవ వేడుకలు పట్టవా అంటూ చర్చించుకోవడం కనిపిం చింది. ఈ విషయంపై హౌసింగ్ ఏఈ సుమన్‌నాయక్‌ను వివరణ కోరగా జిల్లా కేంద్రం లో జరిగే గణతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో తమకు బాధ్య తలు అప్పగించడం వల్ల తాము మండల కేంద్రంలో హౌసింగ్ కార్యాల యం పై జాతీయజెండాను ఎగరవేయలేకపోయామని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. మండలంలో గ్రామసచివాలయాల్లో 13మంది ఇంజినీర్ అసిస్టెం ట్‌లు విధులు నిర్వహిస్తున్నారు వారైనా కార్యాలయంపై జెండా ఎగరవేయ వచ్చు కదా అని ప్రభాతవార్త ప్రతినిధి ఏఈని అడగగా వారి కార్యాలయం వారిదే మా కార్యాలయం మాదే అంటూ ముక్తసరిగా సమాధానం చెప్పడం విశేషం. ఈ విషయంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.



హౌసింగ్ కార్యాలయంపై ఎగరవేయని జాతీయనుజెండా

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా....

నల్లచెరువు,

జనవరి 26, ప్రభాతవార్త:

75వ గణతంత్ర దినోత్సవాని పురష్కరించుకొని శుక్రవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శంకుతల జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, వ్యవసాయ కార్యాలయం నందు ఏఓ భారతి జాతీయ జెండాని ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను కంప్యూటర్ ఆపరేటర్ వీరారెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్‌కు కలెక్టర్, డ్రామా పీడిలు అవార్డును ప్రధానం చేయడంతో ఈ సందర్భంగా ఉపాధి ఏపిలో మంజుల మరియు సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు.



ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ కల్పన జాతీయ జెండా వందనం కార్యక్రమానికి హాజరైన శాఖల అధికారులు

### క్రికెట్ టోర్నమెంట్‌లో బహుమతులు ప్రధానం

తనకల్లు, జనవరి 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తవళం గ్రామం గందోడివారి పల్లి నందు జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్స్‌కి మరియు రన్నర్స్‌కి వైసిపిరాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ మరియు వజ్రభాస్కర్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోర్నమెంట్‌లో పాల్గొని మానసికం జబ్బులకు తొలగించుకోవచ్చని ఆరోగ్యంగా ఉండోచ్చని అందుకని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాలు అమలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహుమతులు అంద జేస్తున్న వైసిపి నాయకులు

### ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

తనకల్లు, జనవరి 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటిక్రాస్‌లోని శ్రీసరస్వతి విద్యా మందిర్ నందు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా నల్లగుట్లపల్లి ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారుణలో, ఆట పాటలతో, 100 అడుగుల జాతీయ జెండాతో కొక్కంటి క్రాస్ జాతీయ రహదారి యందు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమానహక్కులు కల్పిస్తూ స్వేచ్ఛ స్వతంత్ర ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజా ్యంగం అమలుపరుచుకొని 74వ సంవత్సరాలు పూర్తి చేసుకొని 75వ సంవత్సరంలోని అడుగు పెట్టమన్నారు. ఈ కార్యక్రమానికి చైర్మెన్ వై.సనత్‌కుమార్, కరస్పాండెంట్, పిజి నరేష్‌లు పాల్గొని గణతంత్ర దినోత్సవం విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విధ్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



జాతీయ నాయకులు వేషధా రణలో ఆకట్టుకుంటున్న విధార్థులు

### ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న బిసి వెల్ఫేర్ ఆఫీసర్

ఓబుళదేవరచెరువు, జనవరి 26, ప్రభాతవార్త : మండల పరిధిలోని గౌనిపల్లి ప్రభుత్వ బాలుర బిసి వసతిగృహ సంక్షేమ అధికారి మహబూబ్‌బాష జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమసేవలు అందించిన అధికారులు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందచేశారు. సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, సుచికరమైన భోజనం ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ కలెక్టర్ వార్డన్ మహుబూబ్ బాషాకు ప్రశంసా పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఏబిసిడబ్లుఓ బాలజీ, వార్డెన్ ఆంజనేయులు సిబ్బంది శ్రీరాములు, నాగరాజు తదితరులు అభినందనలు తెలియచేశారు.



ప్రశంసా ప్రత్రం అందుకుంటున్న వెల్ఫేర్ ఆఫీసర్

### ప్రశంసాపత్రం అందుకున్న కానిస్టేబుల్ విజయ్‌భాస్కర్

అమడగూరు, జనవరి 26 ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమడగూరు పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్‌భాస్కర్ శుక్రవారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తన సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందచేయడం సంతోషంగా వుందన్నారు.

### ఉత్తమ ప్రశంసలు మరింత బాధ్యతను పెంచాయి - ఎస్సై మల్లికార్జునరెడ్డి

ఓబుళదేవరచెరువు, జనవరి 26, ప్రభాతవార్త : ఉత్తమ ప్రశంసలు వృత్తి పట్ల మరింత బాధ్యతను పెంచాయని ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలియచేశారు. 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎసీ ్ప ఎస్వీ మాధవరెడ్డిలు ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా ప్రతాలను అందచేశారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రశంసా ప్రతాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఎస్సై మాట్లాడుతూ.... వృత్తిని సేవగా భావించి విధులను నిర్వహించినప్పుడే ఆ రంగంలో రాణిస్తామన్నారు. ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా ప్రజలకు సేవ చేసినప్పుడు అధికారుల నుంచే కాక ప్రజల నుండి ప్రశంసలు అందుతాయన్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై మల్లికార్జునరెడ్డికి ఎఎస్సైలు రమణారెడ్డి, కిశోర్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, వెంకటరాముడు, అల్లాబకష్, కానిస్టేబుల్లు లోకేష్, వినయ్, ప్రతాప్ హెచ్‌జి అంజి, గంగూలోతోపాటు పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియచేశారు.



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా ప్రతాన్ని అందుకుంటున్న ఎస్సై

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఓబుళదేవరచెరువు, జనవరి 26, ప్రభాతవార్త : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆశాఖాధిపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామనాథరెడ్డి, ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీడిఓ సిద్ధారెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ ఇలియాజ్ అహమ్మద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మల్లికార్జునరెడ్డి, పిహెచ్‌సిలో డాక్టర్ భానుప్రకాష్, ఎంఆర్సీసి కార్యాలయం వద్ద ఎంఈఓ సురేష్‌బాబు, సిడిపిఓ కార్యాలయం వద్ద సిడిపిఓ వరలక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, విజ్ఞాన్ పాఠశాలలో కరస్పాండెంట్ ఫక్రుద్దీన్, శ్రీ విజ్ఞాన్ పాఠశాలలో కరస్పాండెంట్ మస్తాన్, వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ పిట్టా శివశంకర్‌రెడ్డి, రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జయసింహారెడ్డి, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రాజబాబు, సచివాలయాల వద్ద సర్పంచ్‌లు గోవిందు, అభిదా భాను, వెంకటరమణప్ప, ఎరికే రామచంద్రారెడ్డి, తొట్లి రంగారెడ్డి, జగన్‌మోహన్ చౌదరి, చిట్వేల్ బాబా ఫక్రుద్దీన్, శ్రీదేవి, శంకర్‌రెడ్డి, అల్లాపల్లి శ్రావణి, రేణుకాబాయి, షక్ షాజియా, కుంచపు వెంకటరమణమ్మ, దారా లక్ష్మిదేవ మ్మలు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలను చేసి ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకున్నారు.



భారతదేశ చిత్ర పటం ఆకారంలో వశిష్ట విద్యార్థులు

### అమడగూరులో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

అమడగూరు,

జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఆయా శాఖల అధికారులు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వెంకటరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడు తూ స్వాతం త్ర్యం కోసం ఎంతో మంది మహనీయులు దేశం పోరాడి తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఎంతో మంది జైలులో శిక్ష అనుభవిస్తూ జైలులోనే మృతి చెందారన్నారు. అలాంటి మహనీయులను మనం ఆదర్శ ంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ మునెప్ప, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సిబ్బంది, ఎస్ఐ బలరాం, ఎఎస్ఐ ధనుంజయ, సిబ్బంది, సర్పంచు షబ్బీర్, ఎంపిటిసి పెద్దప్పయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, సిబ్బంది, వివిధ ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, వివిధ సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కారాయలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసిన దృశ్యం

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

యల్లనూరు, జనవరి 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాల యంలో డిప్యూటి తహశీల్దార్ శ్వేత, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ ధరణిబాబు, ఎంఆర్‌సిలో ఎంఇఒ చంద్రశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లోకేష్‌కుమార్, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం ముత్యాలప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం చేశారు.



: జెండా వందనం చేస్తున్న డిప్యూటి తహశీల్దార్ శ్వేత, ఇతర అధికారులు

### తిరుమలాపురంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండా వందనం చేస్తున్న సర్పంచు రామాంజులరెడ్డి



జెండా వందనం చేస్తున్న సర్పంచు అశోక్‌కుమార్‌రెడ్డి

యల్లనూరు, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచు రామాంజులరెడ్డి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. అదేవిధంగా వేముల పల్లిలో సర్పంచు అశోక్‌కుమార్‌రెడ్డి పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయులు, త్యాగధనుల పోరాటమే మనకు 1950 జనవరి 26వతేదీన అతి పెద్ద రాజ్యాంగం ఏర్పడిందని వారు గుర్తు చేశారు.

### ఎస్‌పి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఉమెన్ కానిస్టేబుల్

యల్లనూరు,

జనవరి 26 ప్రభాతవార్త

యల్లనూరు పోలీసుస్టేషన్‌లో విధు లు నిర్వహిస్తున్న ఉమెన్ కానిస్టేబుల్ హసీనా శుక్రవారం జిల్లా ఎస్‌పి అన్బురాజన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తన సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా కానిస్టేబుల్ హసీనా అనంతపురంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. దీంతో కానిస్టేబుల్ హసీనాను ఎస్ఐ ధరణిబాబు, సిబ్బంది అభినందించారు.



ప్రశంసాపత్రాన్ని అందు కుంటున్న కానిస్టేబుల్ హసీనా

### టిడిపి ప్రభుత్వం వస్తే సూపర్‌సిక్స్ పథకాలు అమలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 25 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆ పార్టీ మున్సిపల్‌వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 34వవార్డులో శుక్రవారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకం కింద 18 నుండి 59 సంవత్సరాలు నిండిన మహిళలకు శ్రీనిధి కింద నెలకు 1500 రూపాయలు, యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందిస్తామని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో చదువుతున్న ప్రతి బిడ్డకు ప్రతి ఏటా 15 వేల రూపాయలు, దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు. కావునా వచ్చే ఎన్నికల్లో జె.సి అశ్మిత్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కౌన్సిలర్లు, నాయకులు

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్,

జనవరి 26 ప్రభాతవార్త

పట్టణంలోని 2వవార్డు ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూల్, అశోక్‌పిల్లర్, వక్ఫ్‌బోర్డు కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వైసిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు.



జెండా వందనం చేస్తున్న ఫయాజ్ బాష

### పెన్నాసిమెంట్స్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

తాడిపత్రిరూరల్,

జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపంలోని పెన్నాసిమెంట్స్ కర్మాగారంతో పాటు పెన్నా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్నా సిమెంట్ చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ సందేశాన్ని వివరించారు. ఆయన మాట్లాడుతూ నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడిచి దేశ పురోగతికి కృషి చేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉన్నత ఉద్యోగులు, పరిశ్రమ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పివి క్రిష్ణయ్యయాదవ్

## శ్రీరాజరాజేశ్వరిదేవికి ప్రత్యేకపూజలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలిం గేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ ్గరామలిం ే గశ్వర స్వామికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.



శ్రీరాజరాజేశ్వరిదేవిని అలంకరించిన దృశ్యం

### శ్రీవిజ్ఞాన పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

అమడగూరు, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలోని శ్రీవిజ్ఞాన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

పట్టణంలోని కిడ్స్ కేవ్ ఇంటర్‌నేషనల్ ప్రీ అండ్ ప్లే స్కూల్‌లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆటపాటలు, సా ంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తిని ఉట్టిపడేలా కిడ్స్ కేవ్ స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కిడ్ ్స కేవ్ స్కూల్ కరస్పాండెంట్ సోముల అనితరెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగఫలంగా మనం ప్రతి ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. పిల్లలు ఎన్ని కష్టాలు వచ్చినా ధర్మమార్గంలోనే నడుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

### రానున్న ఎన్నికల్లో జె.సి అశ్మిత్‌రెడ్డిని గెలిపించండి

తాడిపత్రిరూరల్, జనవరి 26 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో పాటు జె.సి అశ్మిత్‌రెడ్డిని గెలిపించాలని మండల టిడిపి నాయకులు శుక్రవారం మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఒంటెద్దు కేశవరెడ్డి, ఒంటెద్దు రాజగోపాల్‌రెడ్డి, వడ్డే దుబ్బన్న, రంగన్న, సుబ్బయ్య, తదితరులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ వారు ప్రజలకు కరపత్రాలను అందచేశారు.



తేదేపా మేనిఫెస్టో కరపత్రాలను అందచేస్తున్న నాయకులు

### మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

యాడికి, జనవరి 26 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ సమైక్యతను చాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించిన విధానం గురించి విద్యార్థులకు తెలియచేశారు. 1950 జనవరి 26వతేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్వర యంలో భారత దేశం రాజ్యాంగం అమలు పరిచిన దినంగా సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. ప్రపంచంలోనే మన దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నేటికి వెలుగొందుతోందన్నారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్య క్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. రాయలచెరువు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త రమణ విద్యార్థులకు పాయసం పంపిణీ చేశారు. యాడికి, రాయలచెరువు గ్రామాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



జాతీయ నాయకుల వేషదారణలో చిన్నారులు

### ఎస్‌బి కానిస్టేబుల్ ధనుంజయకు ప్రశంస

పుట్లూరు, జనవరి 26 ప్రభాతవార్త

విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న పుట్లూరు మండల ఎస్‌బి కానిస్టేబుల్ ధనుంజయకు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్‌పి అన్బురాజన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర ్భంగా తోటి సిబ్బంది, పలువురు శ్రేయోభిలా షులు, మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. ముమ్ముందు ఇలాంటి ప్రశంసాపత్రాలను మరెన్నో అందుకోవాలని వారు ఆకాంక్షించారు.



అవార్డు అందుకుంటున్న ఎస్‌సి కానిస్టేబుల్ ధనుంజయ

### సచివాలయంలో ఆవిష్కరించని జాతీయ జెండా

-సచివాలయం ఎదుట రెపరెపలాడిన వైసిపి జెండా

-బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సచివాలయం అధికారులు

పుట్లూరు, జనవరి 26 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కర్తారు. కానీ మండలంలోని తక్కళ్లపల్లి గ్రామ సచివాలయం ఎదుటు వైసిపి జెండా రెపరెపలాడుతూ కనిపించడం, జాతీయ జెండాను ఆవిష్కరంచకుండా సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతుంటే ఇక్కడ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై పలువురు విమరి ్శంచారు. జాతీయ జెండా ఆవిష్కరించకపోవడంతో ఎంపిడిఓ యోగానందరెడ్డికి విషయం తెలియడంతో మధ్యాహ్నం 1.30 గంటలకు నామమాత్రంగా ఒక కర్రకు జాతీయ జెండాను ఆవిష్కరించి ఫోటోలకు ఫోజులిచ్చారు.

### ఉత్తమ యానిమేటర్‌గా అపర్ణ

పుట్లూరు, జనవరి 26 ప్రభాతవార్త

మహిళా సంఘాలకు విశిష్ట సేవలు అందించిన చింతకుంట గ్రామానికి చెందిన నల్లమ్మస్వామి విఓఎ అపర్ణ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పిడి నరసింహారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.



ప్రశంసా పత్రం అందుకు ంటున్న అపర్ణ

### వైసిపికి గుడ్‌బై..-నేడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరనున్న కొత్తమిద్దె సోదరులు

యల్లనూరు,

జనవరి 26 ప్రభాతవార్త

యల్లనూరు మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసు, ఆయన సోదరుడు మాజీ జెడ్‌పిటిసి కొత్తమిద్దె వెంకటరమణలు శనివారం ఉరవకొండ పర్యటనకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. వీరు గతంలో వైసిపి తరుపున 2014లో కొత్తమిద్దె వెంకటరమణ జెడ్‌పిటిసిగా, 2013లో కొత్తమిద్దె ఓబులేసు యల్లనూరు సర్పంచుగా పనిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపిలో వున్నప్పటికి ఏమి అభివృద్ధి జరగలేదని కార్యకర్తలను పట్టించుకోలేదని కావునా వైసిపికి గుడ్‌బై చెప్పి తేదేపాలో చేరుతున్నట్లు వారు తెలిపారు.



కొత్తమిద్దె ఓబులేసు



కొత్తమిద్దె వెంకటరమణ

### నగరంలో పలుచోట్ల ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఏడిసిసి బ్యాంకు వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చైర్‌పర్సన్, బ్యాంకు సిబ్బంది



వేడుకల్లో మాట్లాడుతున్న అర్బన బ్యాంకు చైర్మన్ జెయల్ మురళీధర్

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 26 ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అనంతపురం నగరంలో పలుచోట్ల శుక్రవారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఏడిసిసి బ్యాంకులో అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

